www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# జెడ్పీ బాలుర పాఠశాలలో మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం

**కూటమి ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట**

**టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి**





**వేంపల్లె,జూలై24.అక్షరటైమ్స్:-** స్థానిక పట్టణంలోని తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ (జెడ్పీ) బాలుర ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్--టీచర్స్ సమావేశం ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల కమిటీ చైర్మన్ బుజ్జి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రామముని రెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రామముని రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వం తల్లికి వందనం, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కానుక, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, షైనింగ్ స్టార్, రైజింగ్ స్టార్ వంటి పథకాల ద్వారా విద్యార్థులను ప్రోత్సహిస్తోందని తెలిపారు. అలాగే పాఠశాలలో కొరతగా ఉన్న డైనింగ్ హాల్, తాగునీటి శుద్ధి సౌకర్యం, బాత్రూములు తదితర మౌలిక వసతులను కల్పించేందుకు అధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని, పూర్వ విద్యార్థిగా పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. అనంతరం మహమ్మద్ షబ్బీర్ మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులు అందించే గొప్ప ఆస్తి విద్యేనని, పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపిస్తూ వారి చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యాసిన్, ఉపాధ్యాయులు నాగసుబ్బా రెడ్డి, గోపాల్ నాయక్, వెంకట మోహన్, లత, వాణి, పద్మజ, అరవింద్, వసంతకుమారి, మేరీ, అంజనమ్మతో పాటు తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్ పురపాలక సంఘంలో అభివృద్ధి, సేవల పై సమీక్ష సమావేశం

**ముఖ్య అతిథి గా హాజరైన టిడిపి ఇన్చార్జ్ సూర్యనారాయణ రెడ్డి**



**బద్వేల్,జులై24.అక్షరటైమ్స్:-** బద్వేల్ పురపాలక కార్యాలయంలో బద్వేల్ ఆర్డీఓ,బద్వేల్ పురపాలక సంఘం స్పెషల్ ఆఫీసర్ చంద్రమోహన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కాంట్రాక్టర్లు, మున్సిపల్ కార్యాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కడప డీసీసీబీ బ్యాంకు చైర్మన్, బద్వేల్ టీడీపీ ఇన్‌చార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అభివృద్ధి పనుల పురోగతి, ప్రజలకు మెరుగైన సేవల అందజేత, మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాల్సిన అవసరంపై అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు. సమావేశంలో మున్సిపాలిటీలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలు, పనుల సకాలంలో పూర్తి, ప్రజలకు అందిస్తున్న సేవల మెరుగుదలతో పాటు సర్వీస్‌కు సంబంధించిన అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ యం.కృష్ణ , డీఈఈ సుమన్ రెడ్డి , మున్సిపల్ మేనేజర్ బాలం హరనాథ్, ఆర్. ఓ గంగిరెడ్డి ,ఆర్.ఐ రఘునాథ రెడ్డి , ఏ.ఈ లు మణికంఠ , బాబు , కిషోర్ ,ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ జి. రమణయ్య , వివిధ విభాగాల సెక్షన్ హెడ్‌లు, మున్సిపల్ సిబ్బంది, మేప్మా సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు పీటీఎంలు ఎంతో కీలకం

**మెగా పీటీఎంలో పాల్గొన్న తులసిరెడ్డి.. విద్య, సంస్కారంపై విద్యార్థులకు సూచనలు**





**వేంపల్లె,జూలై24.అక్షరటైమ్స్:-** స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (పీటీఎం) ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగాంజనేయులు అధ్యక్షత వహించారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశ మానవ జీవితంలో స్వర్ణ యుగం వంటిదని అన్నారు. ఈ దశను సద్వినియోగం చేసుకున్న విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. ప్రతి విద్యార్థికి పుస్తక జ్ఞానంతో పాటు లోకజ్ఞానం, సంస్కారం, వ్యక్తిత్వ వికాసం, ఆత్మస్థైర్యం, సామాజిక స్పృహ పెంపొందేలా విద్య అందించాలని సూచించారు. పీటీఎం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మధ్య మంచి అవగాహన ఏర్పడి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రవీంద్రనాథ్ రెడ్డి, రమణ, విశ్రాంత ఉపాధ్యాయులు నరసింహా రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, తదితర పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చుకోన చెరువుకు కృష్ణా జలాలు విడుదల చేయాలి

**నేలవరం తాండా రైతుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్**



**వేంపల్లె, జూలై 24. అక్షర టైమ్స్:-** ముచ్చుకోన చెరువుకు కృష్ణా జలాలు విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని నేలవరం తాండాలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్‌తో కలిసి రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పుష్పలత నాయక్ మాట్లాడుతూ నేలవరం తాండాలో రైతులు 12 నుంచి 18 మార్లు బోర్లు వేసినా నీరు పడని దుస్థితి నెలకొందన్నారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్న నేపథ్యంలో సకాలంలో వర్షాలు లేకపోతే ఈ ప్రాంత రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ముచ్చుకోన చెరువుకు కృష్ణా జలాలు విడుదల చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. చెరువుకు నీరు చేరితే బక్కనగారిపల్లె, వెలమవారిపల్లె, చింతరాంపల్లె గ్రామాల్లో భూగర్భ జలాలు పెరిగి ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు రంగారెడ్డి, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబోయిన రవియాదవ్, పలువురు రైతులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడే పాటించండి-రోగాలు నివారించండి

**మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రహ్మజీ**



**బ్రహ్మంగారిమఠం, జూలై 24 .అక్షరటైమ్స్:-** బ్రహ్మంగారిమఠం మండలం పలుగురాళ్లపల్లె పీహెచ్సీ పరిధిలోని బద్వేల్ సబ్ యూనిట్ మలేరియా ఆఫీసర్ బ్రహ్మజీ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా ఆఫీసర్ బ్రహ్మజీ మాట్లాడుతూ రోగాలు రాకుండా నివారించండి అంటూ శుక్రవారం పలుగురాళ్లపల్లె పీహెచ్సీ పరిధిలో ఆయన గ్రామస్తులకు మలేరియా, డెంగ్యూ,చికెన్ గునియా, మెదడువాపు వంటి వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు వాటి నివారణోపాయము గురించి వివరించడం జరిగింది. అలాగే పరిసరాల పరిశుభ్రత గురించి కూడా గ్రామస్తులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు మాధవ, వెంకటరెడ్డి, జనార్ధన్, ఎల్.టి.రెడ్డి ప్రసాద్, ఏఎన్ఎం రమణమ్మ, ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం పథకం అభినందనీయం

**ప్రతి అర్హ విద్యార్థికి లబ్ధి చేకూరడం హర్షణీయం**

**జనసేన పార్టీ నాయకుడు గోసల ఆంజనేయులు**



**వేంపల్లె,జూలై24.అక్షరటైమ్స్:-** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకం ద్వారా ఒకే కుటుంబంలో చదువుతున్న ప్రతి అర్హ విద్యార్థికి ఆర్థిక సాయం అందించడం అభినందనీయమని జనసేన పార్టీ నాయకుడు గోసల ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో అమలైన అమ్మఒడి పథకం నిబంధనల ప్రకారం ఒక కుటుంబానికి ఒక విద్యార్థికే లబ్ధి చేకూరేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కుటుంబంలోని ప్రతి అర్హ విద్యార్థికి ఈ పథకం వర్తింపజేయడంతో అనేక కుటుంబాలు ప్రయోజనం పొందుతున్నాయని పేర్కొన్నారు. అర్హులైన కుటుంబాలకు రాజకీయాలకు అతీతంగా ఈ పథకాన్ని అమలు చేయడం హర్షణీయమన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం స్వాగతించదగ్గ నిర్ణయమని అన్నారు. ఈ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు జనసేన పార్టీ నాయకుడు గోసల ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**టిడిపి ఇన్చార్జ్ సూర్యనారాయణ రెడ్డి**





**బద్వేల్,జులై24.అక్షరటైమ్స్:-** ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ సూర్యనారాయణ రెడ్డి అన్నారు.బద్వేల్ నియోజకవర్గం, పోరుమామిళ్ల మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా పేరెంట్స్--టీచర్స్ సమావేశంలో సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల విద్యా ప్రగతి, క్రమశిక్షణ, హాజరు, ఉన్నత విద్య అవకాశాలపై చర్చించారు. పిల్లల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తే విద్యార్థులు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఇటీవల నిర్వహించిన ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను నగదు బహుమతులతో అభినందించారు. ఎం.పి.సి. విభాగంలో 470 మార్కులకు గాను 465 మార్కులు సాధించిన వెంకట సుధకు రూ.10,000/-, 470 మార్కులకు గాను 457 మార్కులు సాధించిన అభినయ శ్రీకు రూ.10,000/-, అలాగే 470 మార్కులకు గాను 453 మార్కులు సాధించిన లక్ష్మీదేవికి రూ.5,000/- నగదు బహుమతులను అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

**బంద్ కు విరుద్ధంగా పేరెంట్స్ మీటింగ్ లు పెట్టడం బాధాకరం**





**బ్రహ్మంగారిమఠం, జూలై 24. అక్షరటైమ్స్:-** దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు నైతిక, రాజకీయ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త బంద్‌లో భాగంగా బ్రహ్మంగారిమఠం మండలంలో బంద్ విజయవంతంగా నిర్వహించబడిందన్నారు. ఈ బంద్‌లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు సోమిరెడ్డిపల్లి అరవింద్ లు మాట్లాడుతూ..నీట్ పేపర్ లీకేజీకి నిరసనగా చేపట్టిన బంద్‌కు అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా మద్దతు తెలుపుతూ తమ విద్యాసంస్థలను మూసివేయడం అభినందనీయమన్నారు. అయితే ప్రభుత్వ విద్యాసంస్థల వద్ద పోలీసులను మోహరించి బంద్‌ను అడ్డుకునే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా చేపట్టిన నిరసనలను అణచివేయడం తగదని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీకేజీ ఘటనపై సమగ్ర, నిష్పాక్షిక విచారణ జరిపి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడిన వారిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనకు రాజకీయ బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని విద్యార్థి, యువజన సంఘాలు కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేస్తున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు దేవకుమార్ ఎస్ఎఫ్ఐ నాయకులు సోమిరెడ్డిపల్లి ఓబులేసు, విజయ భాస్కర్, సందీప్, తిప్పన రాజా, ప్రభాస్, రమేష్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# 50 కుటుంబాలు టిడిపిలో చేరిక



**బద్వేల్,జులై24.అక్షరటైమ్స్:-** బద్వేల్ నియోజకవర్గం, అట్లూరు మండలం, కొండూరు గ్రామంలో 50 కుటుంబాలు బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్, ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానిస్తూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై విశ్వాసంతో అన్ని వర్గాల ప్రజలు టీడీపీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కుటుంబానికి అండగా ఉంటూ, గ్రామాభివృద్ధికి కలిసి పనిచేద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# జెడ్పీ హైస్కూల్‌లో మెగా పీటీఎం 4.0

**విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల సహకారం కీలకం**





**చక్రాయపేట,జూలై24.అక్షరటైమ్స్:-** మండలంలోని ఉప్పలవాండ్లపల్లె గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ (మెగా పీటీఎం) 4.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో శివారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయం ఎంతో అవసరమని, పిల్లల చదువు, క్రమశిక్షణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల చదువు, క్రమశిక్షణ, నైతిక విలువలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని వివరించారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, తల్లికి వందనం తదితర ప్రభుత్వ పథకాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులకు నిమ్మచెంచా, టగ్ ఆఫ్ వార్ వంటి క్రీడా పోటీలు నిర్వహించారు. విద్యార్థుల చిత్రలేఖనాలతో ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తల్లిదండ్రులు, విద్యార్థులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించి మెగా పీటీఎం 4.0 కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్, డ్రాయింగ్ ఉపాధ్యాయులు కేవీ సురేష్, ఇతర ఉపాధ్యాయ సిబ్బంది, విశ్రాంత ఉపాధ్యాయుడు బాల నారాయణ, హాస్టల్ వార్డెన్ కేశవ్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికీ కూటమి ప్రభుత్వం కృషి

**మెగా పీటిఎం 4.0లో టిడిపి నేత మహమ్మద్ షబ్బీర్**



**వేంపల్లె, జూలై 24. అక్షర టైమ్స్:-** విద్యాభివృద్ధికీ రాష్ట్రంలోని టీడీపీ కూటమి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, టిడిపి సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ అన్నారు. శుక్రవారం స్థానిక జడ్పీ ఉర్దూ ఉన్నత పాఠశాలలో మెగా పీటిఎం 4.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పలు సేవల్లో పాల్గొని ఆదర్శంగా నిలవాలని కోరారు. తమ తల్లిదండ్రుల కలలను సాకారం చేసే దిశగా ప్రతి విద్యార్థి ఒక లక్ష్య సాధన ఏర్పచుకోవాలని, ఉపాధ్యాయుల బోధనకు అణుగుణంగా చదువుల్లో రాణించి గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యా పథకాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్ కి పునాది వేసుకోవాలని సూచించారు. విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రద్ధ చూపి వీరి బంగారు భవిష్యత్ కి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుళాయమ్మ, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యాసిన్, టిడిపి నాయకులు మహబూబ్ షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువుల్లో రాణించి కళాశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి

**మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ 4.0**

**ఉర్దూ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవి**




**వేంపల్లె,జూలై24.అక్షర టైమ్స్:-** ప్రతి విద్యార్థి చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు, కళాశాలకు, అధ్యాపకులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని స్థానిక ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవి అన్నారు. శుక్రవారం కళాశాలలో మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ 4.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో స్థిరమైన స్థానాన్ని సంపాదించుకుని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ విద్యార్థుల సంక్షేమం కోసం అవసరమైన సౌకర్యాలను అందిస్తోందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే అధ్యాపకుల బోధనలను సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ డైరెక్టర్ మహబూబ్ బాషా, టీడీపీ మండల కన్వీనర్ రామముని రెడ్డి, ఎంహెచ్‌పీఎస్ అధ్యక్షుడు మహబూబ్ బాషా, అధ్యాపకులు, విద్యార్థులు, తలిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం



**బ్రహ్మంగారిమఠం, జూలై 24 అక్షరటైమ్స్:-** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ఎంపీపీ వీరనారాయణరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల చదువు, క్రమశిక్షణ, నైతిక విలువల పెంపొందింపులో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిర్వర్తించాలని ఆయన పేర్కొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు,ప్రధానోపాధ్యాయుడు ప్రతాపరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థుల విద్యా ప్రగతి, హాజరు, తల్లిదండ్రుల భాగస్వామ్యం వంటి అంశాలపై చర్చించారు. తల్లిదండ్రులు కూడా పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంతో కీలకం: బద్వేల్ ఆర్డీఓ ఎ.చంద్రమోహన్





**బద్వేల్, జులై 24. అక్షరటైమ్స్:-** పోరుమామిళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ కార్యక్రమానికి బద్వేల్ డివిజన్ ఆర్డీఓ ఎ. చంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ, విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై, నాణ్యమైన విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్య, మౌలిక వసతుల కల్పనకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా సౌకర్యాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాల పెంపు వంటి అంశాలపై తల్లిదండ్రులతో ఆర్డీఓ చర్చించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం పాఠశాలలు, తల్లిదండ్రులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల తహసీల్దార్ విజయ్ కుమార్ , ఎంఈఓ ఓబులేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య , ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అధికారులు పాల్గొన్నారు.

## కొత్తచెరువు హరిజనవాడ పాఠశాల లో ఘనంగా మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్



**బద్వేల్,జులై 24. అక్షరటైమ్స్:-** బద్వేల్ మండలం కొత్తచెరువు హరిజనవాడ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు యం.మునెయ్య ఆధ్వర్యంలో మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ 4.వా ఘనంగా నిర్వహించారు. ఇందులో ప్రధానంగా విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న యస్.ఆర్.కె.వి.యం కిట్ గురుంచి,డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం లో భాగంగా నిర్వహిస్తున్న స్మార్ట్ కిచెన్ గురించి,తల్లికి వందనం కార్యక్రమం గురించి,విద్యార్థుల హాజరు, ప్రగతి గురించి,అలాగే కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి పేరెంట్ మొబైల్ లో దిశా , లీప్ యాప్ లను డౌన్లోడ్ చేయించి అనంతరం మీటింగ్ కి వచ్చిన పేరెంట్స్ కి గేమ్స్ నిర్వహించి వారికి గిఫ్ట్ లు కూడా ఇవ్వడం జరిగింది.అనంతరం విద్యార్థులు,పేరెంట్స్ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం చేసి కార్యక్రమాన్ని ఘనంగా ముగించడం జరిగింది.ఈ కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ యం.పి.డి.ఓ అల్లాబకాష్ ,పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు,పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ రామయ్య, కొత్తచెరువు గ్రామ మాజీ సర్పంచ్ అనూష శాంతయ్య లు, అంగన్ వాడీ టీచర్ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.




## చేపల చెరువు తనిఖీ చేసిన వైద్య బృందం






**బద్వేల్,జులై 24. అక్షరటైమ్స్:-** బద్వేల్ మండలం చింతలచెరువు పంచాయతీ పరిధిలోని శంకరాపురం చేపల చెరువు వలన దుర్వాసన వలన ఆరోగ్యం పాడవుతుందని గ్రామస్తులు, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి కి ఫిర్యాదు చేశారు. ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు తొట్టిగారిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ , సిబ్బంది శంకరాపురం గ్రామము చేపల చెరువుల యొక్క ప్రాంతాన్ని శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జి.రాజేష్ కుమార్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు పెరిగే ప్రాంతము నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని సూచించారు.ఈ చేపల చెరువు లో నిర్జీవ శరీర భాగాలను వేయడం కానీ,నీటిని కలుషితం చేయడం కానీ ప్రజారోగ్యానికి హాని కలిగించడం చేస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శంకరాపురం గ్రామం ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో భాగంగా బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రహ్మాజీ దోమల ద్వారా వచ్చు అంటువ్యాధులైనటువంటి డెంగ్యూ,మలేరియా, చికెన్ గున్యా వ్యాధుల పైన ప్రజలకు అవగాహన కల్పించారు.అదేవిధంగా డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యతను గురించి, వ్యక్తిగత పరిశుభ్రత గురించి, ఆరోగ్య విద్య ద్వారా ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు,చింతలచెరువు విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది,పంచాయతీ కార్యదర్శి సిబ్బంది అఖిబాను,గంగాభవాని,ఆశ కార్యకర్తలు బాలరాణి, రాజమ్మ పాల్గొనడం అయినది.

## శ్రీ మంజునాథ( తిక్కతాత) 21వ ఆరాధన మహోత్స మును జయప్రదం చేయండి



**ఆదోని,జూలై 24. అక్షరటైమ్స్:-** ఆదోని మండలం పెద్ద తుంబలం గ్రామం సమీపాన వెలసిన శ్రీ మంజునాథ తిక్క తాత ఆరాధన మహోత్సవం ఆషాడ శుద్ధి ఏకాదశి ఈనెల 25న జరుగు 21వ ఆరాధన మహోత్సవం కు భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ భక్తులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ మంజునాథ స్వామి వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొని అనంతరం ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు నాగేంద్రయ్య తెలిపారు.

## సీఎం సహాయానిధి చెక్కు అందజేసిన టీడీపీ ఇంచార్జ్ సూర్యనారాయణ రెడ్డి



**బద్వేల్,జులై 24. అక్షరటైమ్స్:-** బద్వేల్ నియోజకవర్గం, అట్లూరు మండలం, మన్యంవారిపల్లె గ్రామానికి చెందిన శ్రీ ఉప్పతి శంకర్ రెడ్డి కి అనారోగ్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.73,492/- (డెబ్బై మూడు వేల నాలుగు వందల తొంభై రెండు రూపాయలు) విలువైన చెక్కును బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ , ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా మంచూరు సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తోందని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన పెంచుకొని వాటి ప్రయోజనాలను పొందాలని సూచించారు. ప్రజలకు అవసరమైన సేవలు అందించడంలో తాము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు , గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరులో వైసీపీకి భారీ షాక్

**వైసీపీ నుంచి టీడీపీ లోకి భారీగా చేరికలు**

**గ్రామస్థాయిలో రాజకీయ సమీకరణాల మార్పు..**

**వైసీపీకి హెచ్చరిక సంకేతమా.?**

**6 గ్రామాల నుంచి 600 మంది టీడీపీ లోకి చేరిక.!**



**ఎమ్మిగనూరు,జూలై 24. అక్షరటైమ్స్:-** ఎమ్మిగనూరు నియోజకవర్గ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన దాదాపు 600 మంది కార్యకర్తలు, నాయకులు ఒకేసారి పార్టీకి రాజీనామా చేసి, ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరడం స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశంగ మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తూ, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకున్న కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులు, కూటమి ప్రభుత్వంపై ఉన్న విశ్వాసమే ఈ భారీ చేరికలకు కారణమని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న తెలుగుదేశం పార్టీ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికీ స్వాగతం పలుకుతూ, నియోజకవర్గ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగానే వేముగోడు గ్రామం నుండి బండపల్లి పెద్ద హనుమంతు, చిన్న హనుమంతులతో పాటు 20 కుటుంబాలు, మైనార్టీ నాయకులు షంషుద్దీన్, అక్బర్ వలిలతో పాటు 8 కుటుంబాలు, గోనెగండ్ల గ్రామము నుండి లక్ష్మీపేటకు చెందిన కె.శ్రీనివాసులు, కె.మనీష్ కుమార్ లతో పాటు 18 కుటుంబాలు. కోటేకల్ మండలం, బోడుబండ గ్రామంకు చెందిన వైసీపీ ఉపసర్పంచ్ అబ్బిలి నాగరాజు, చిన్నకొత్తిలి లింగన్న, కురువ రఘులతో పాటు 15 కుటుంబాలు, బనవాసి ఫారం నుండి బి.నర్సన్న, బి.ఈరమ్మలతో పాటు 8 కుటుంబాలు,గార్లదిన్నె గ్రామం నుండి పాలాక్షి రెడ్డి నరసింహులు ఆధ్వర్యంలో 16 కుటుంబాలు, నందవరం మండలం నాగలదిన్నె గ్రామం నుండి ఎస్సీ నాయకులు బి.సుదర్శనం, పౌలు, ఎల్లప్పలతో పాటు 22 కుటుంబాలు, అలాగే మైనార్టీ నాయకులు నిసార్ అహమ్మద్, మన్సూర్, మహమ్మద్ రియాజ్ లతో పాటు 21 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలోకి చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న పూజారి శ్రీనివాసులు



**సిరివెళ్ల,జులై 24. అక్షరటైమ్స్:-** సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు శుక్రవారం నాడు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో శ్రీ శ్రీ శ్రీ చెన్నకేశవ హిందూ ప్రచార సేవ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు శ్రీనివాసులు స్వామి ఆధ్వర్యంలో దాదాపుగా నూట ఇరవై మందికి నాణ్యమైన పెన్నులు, పుస్తకాలు, వాటర్ బాటిల్ లు అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మ ప్రచారం సేవాగుణం తమ లక్ష్యమని చిన్నప్పటినుండే పిల్లలు సేవాగుణం క్రమశిక్షణతో మెలగాలని తెలిపారు. ఆధ్యాత్మిక చెన్నకేశవ హిందూ ప్రచార సేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులందరికీ తన వంతు సహాయంగా ఈ వస్తువులను అందజేశామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభావతమ్మ, శేఖర్, కేశవ స్వామి, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యకు తల్లిదండ్రుల తోడ్పాటు కీలకం

**అసిస్టెంట్ కమిషనర్ కె కళ్యాణి బాయ్**




**నంద్యాల,జూలై 24. అక్షరటైమ్స్:-** విద్యకు తల్లిదండ్రుల తోడ్పాటు కీలకం అని నంద్యాల మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కె కళ్యాణి బాయ్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని దేవనగర్ మున్సిపల్ ఆదర్శ పాఠశాలలో శుక్రవారం మెగా పేరెంట్స్--టీచర్స్ మీటింగ్ (మెగా పీటీఎం--4.0) ఉత్సాహభరితంగా నిర్వహించారు. కార్యక్రమానికి మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ కె. కళ్యాణి బాయి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల చదువు, క్రమశిక్షణ, హాజరు, వ్యక్తిత్వ వికాసంపై తల్లిదండ్రులు నిరంతరం దృష్టి సారించాలని ఆమె సూచించారు. పిల్లల భవిష్యత్తుకు విద్యే గొప్ప ఆస్తి అని, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ప్రతి విద్యార్థి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల విద్యా పురోగతి, పరీక్షల ఫలితాలు, అభ్యాస స్థాయి, హాజరు వివరాలను తల్లిదండ్రులకు వివరించి, పిల్లల అభివృద్ధికి అనుసరించాల్సిన సూచనలు అందించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ప్రత్యక్షంగా చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. కార్యక్రమంలో తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని పాఠశాల నిర్వహణను అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నంది రైతు సమైక్య కార్యాలయం పునఃప్రారంభం

**శిల్పా సహకార్ మూసివేతపై వైసీపీ విమర్శలు**



**నంద్యాల,జూలై 24. అక్షరటైమ్స్:-** నంద్యాలలో నంది రైతు సమైక్య నూతన కార్యాలయాన్ని వైసీపీ నాయకులు, రైతు సంఘం నాయకులు పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ, శిల్పా సహకార్ సూపర్ మార్కెట్ మూసివేత రాజకీయ కక్షసాధింపులో భాగమేనని ఆరోపించారు. సూపర్ మార్కెట్ మూసివేతతో ఉపాధి కోల్పోయిన 40 మంది ఉద్యోగులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించే బాధ్యత శిల్పా కుటుంబానిదేనని ఆయన స్పష్టం చేశారు. ఉద్యోగాల పేరుతో కూటమి నేతలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. రోడ్ల వెడల్పు నష్టపరిహారం చెల్లింపులో అధికార పక్షం స్వార్థపూరితంగా వ్యవహరించిందని, ఒకే ప్రాంతంలో వేర్వేరు రేట్లు నిర్ణయించడం వల్ల కొందరికి అన్యాయం జరిగిందని ఆరోపించారు. కడప--కర్నూలు రహదారి విస్తరణ కోసం శిల్పా కుటుంబం ఆరు ఎకరాల భూమిని ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, నంది రైతు సమైక్య అధ్యక్షుడు బెక్కెం రామసుబ్బారెడ్డి, రాష్ట్ర సీఈసీ సభ్యుడు దేశం సుధాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు, రైతు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల హామీలు అమలు చేయాలి



**నంద్యాల,జూలై 24. అక్షరటైమ్స్:-** ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నంద్యాలలో వైఎస్సార్సీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. ఈ దీక్షకు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10 వేల స్టైఫండ్, రూ.10 లక్షల డెత్ బెనిఫిట్, కోర్టుల్లో మౌలిక సదుపాయాల కల్పన, న్యాయవాదుల సంక్షేమ చర్యలు అమలు చేయాలని నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, న్యాయవాదుల సమస్యల పరిష్కారం వరకు వైఎస్సార్సీపీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఘనంగా మెగా పేరెంట్స్ డే




**కౌతాళం,జులై 24. అక్షరటైమ్స్:-** కౌతాళం మండలం ఏరిగేరి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ నాయుడు గ్రామ పెద్దలు రామలింగ, హోటల్ బసవ, గిడ్డయ్య అధ్యక్షత వహిస్తుతో మెగా పేరెంట్స్ డే మీటింగ్ నిర్వహించడం జరిగింది.పేరెంట్స్ అండ్ టీచర్స్ మీటింగ్ కోసం పాఠశాలలో సమావేశానికి విచ్చేసిన అతిథులకు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఈ సన్నివేశం అందరిని ఆకట్టుకుంది పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, మన స్కూల్ మండలంలోనే 10వ తరగతి ఉత్తీర్ణత పారం మొదటి స్థానంలో నిలబడడానికి ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉంది అని తెలిపారు. ప్రతి ఏటా ఇలానే మంచి ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలని కోరారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల పరంగా అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయని, విద్యార్థులను పోషకులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చే విధంగా ప్రోత్సహించి మీ పిల్లల భవిష్యత్తుకు మంచి భరోసా కల్పించి గ్రామ స్థాయి నుండి రాష్ట్రస్థాయిలో నిలబెట్టాలని కోరారు.ఈ సందర్భంగా 10వ తరగతి విద్యార్థిని యు.దివ్యభారతి మాట్లాడుతూ, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో మీ అందరి ముందు మాట్లాడే అవకాశం రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను మన ప్రభుత్వ పాఠశాలలను ఎంతో అందంగా తీర్చిదిద్ది,ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన మన పాఠశాల యాజమాన్యానికి ముందుగా నా ధన్యవాదాలు అని ఒక మొక్క మహా వృక్షం కావాలంటే దానికి మంచి నేల, నీరు ఎంత అవసరమో మేము మంచి పౌరులుగా ఎదగాలంటే మాకు ఉపాధ్యాయులు బోధన, తల్లిదండ్రుల ప్రోత్సాహం అంతే అవసరం.మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన వినూత్న కార్యక్రమాలు మాలో ఎంతో మార్పును తీసుకువచ్చాయిని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రామలింగ, హోటల్ బసవ,గిడ్డయ్య, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యం.. చదువుతో పాటు విలువలు,క్రమశిక్షణ అవసరం: ఎమ్మెల్యే పార్థసారథి

**మెగా పరెంట్స్ డేలో ఎమ్మెల్యే సందేశం..**

**విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసానికి ప్రాధాన్యం**



**ఆదోని,జూలై 24. అక్షరటైమ్స్:-** మెగా పేరెంట్స్ డే సందర్భంగా ఆదోని పట్టణంలోని కస్తూరిబాయి గాంధీ రెసిడెన్షియల్ స్కూల్ నందు నిర్వహించిన కార్యక్రమంలో ఆదోని ఎమ్మెల్యే డా. పార్థసారథి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ, “విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యం... చదువుతో పాటు వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, సామాజిక బాధ్యత కూడా అవసరం” అని పేర్కొన్నారు. విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా ఆటలు, పాటలు, ధ్యానం వంటి అంశాలపై కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు. విద్యతో పాటు మంచి నడవడి, విలువలు, సేవాభావం, సమాజం పట్ల బాధ్యతను అలవర్చుకోవాలని కోరారు.తల్లిదండ్రుల తర్వాత ఎక్కువ సమయం విద్యార్థులు గురువుల పర్యవేక్షణలోనే ఉంటారని, అందువల్ల ఉపాధ్యాయులను గౌరవిస్తూ వారి సూచనలు, సలహాలను శ్రద్ధగా పాటించాలని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. క్రమశిక్షణ, అంకితభావం, పట్టుదలతో చదివితే ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని తెలియజేశారు.ప్రతి విద్యార్థి మంచి పౌరుడిగా, సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా ఎదగాలని ఆకాంక్షించిరు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం విద్యా రంగంలో పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఇఓ రంగన్న,పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# రూ.22 లక్షలతో ఆర్ఆర్ లేబర్ కాలనీ రహదారికి రక్షణ రైలింగ్‌ల నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే పార్థసారథి





**ఆదోని,జూలై24.అక్షరటైమ్స్:-** ఆదోని పట్టణంలోని ఆర్ఆర్ లేబర్ కాలనీ నుండి ప్రధాన రహదారికి వెళ్లే మార్గంలో రూ.22 లక్షల వ్యయంతో రోడ్డుకు ఇరువైపులా రక్షణ రైలింగ్‌ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డా. పార్థసారథి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ, ప్రజల భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని అన్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఈ రహదారి ప్రమాదకరంగా ఉండటాన్ని గుర్తించి, మున్సిపల్ కమిషనర్‌తో కలిసి స్వయంగా పరిశీలించిన సందర్భంగా ఇక్కడ రోడ్డుకు ఇరువైపులా సిమెంట్ రక్షణ రైలింగ్‌లు నిర్మిస్తామని ప్రజలకు హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు.ఈ పనులు ప్రారంభం కావడానికి దాదాపు ఏడాదిన్నర సమయం పట్టిందని, ఈ కాలంలో ఎన్నో విమర్శలు, వ్యాఖ్యలు వచ్చినప్పటికీ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే తమ లక్ష్యమని తెలిపారు. "చెప్పడమే కాదు... చేసి చూపించడమే మా ప్రభుత్వ నైజం" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా అమలు చేస్తోందని, ఆదోని నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రతి పనిని పూర్తి చేసే వరకు నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, బీజేపీ, టీడీపీ, జనసేన, సీపీఐ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# విద్యా సంస్థల బంద్‌కు మద్దతు ఇచ్చిన ప్రజా సంఘాలు



**ఆదోని,జూలై24.అక్షరటైమ్స్:-** నేటి పరీక్ష లీకేజ్ ఘటనకు బాధ్యత వహిస్తూతో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు దేశవ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్‌కు మండలంలోని పలు ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి. బంద్ విజయవంతం కావాలని కోరుతూ మండలంలోని వివిధ గ్రామాలలో డివైఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం కౌలు రైతు సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరేష చిరంజీవి హుస్సేనీ లింగన్న తాయన్న దస్తగిరి భాష రహిమాన్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థుల కు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ప్రొద్దుటూరు కమీషనర్ కు దక్కిన గౌరవం




**ప్రొద్దుటూరు,జూలై24.అక్షరటైమ్స్:-** పోలవరం జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను జిల్లాలో సమర్ధవంతంగా నడిపి 4.4 శాతం పాజిటివిటీ ప్రజలలో పెంచి విశేష సేవలు అందించిన ప్రొద్దుటూరు కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలు, అధికారులు సమక్షంలో రంపచోడవరంలో ఏర్పాటు చేసిన ప్రజా వేదిక మీద అభినందించారు. పోలవరం జిల్లా, రంపచోడవరం, జూనియర్ కాలేజీలో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ రాష్ట్రస్థాయి ఆత్మీయ సమావేశంలో శ్రీనివాస విశ్వనాధ్ కు మానవవనరుల శాఖా మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఈ గౌరవం దక్కింది. ప్రొద్దుటూరు మున్సిపల్ కమీషనర్ గా రాకముందు శ్రీనివాస విశ్వనాధ్ పోలవరం జిల్లాకు పి.జీ.ఆర్.ఎస్ నోడల్ అధికారిగా వ్యవహరించారు.

# నూరి ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం



**ప్రొద్దుటూరు,జూలై24.అక్షర టైమ్స్:-** ఎప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 25వ వార్డు మట్టి మసీద్ వీధి లో ఉన్న ఉర్దూ ఎలిమెంటరీ స్కూల్ లో ప్రధాన ఉపాధ్యాయురాలు ఆధ్వర్యంలో శుక్రవారం తల్లితండ్రులు -ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధి గా టిడిపి మైనార్టీ నాయకులు, 25 వ వార్డు ఇన్చార్జి నూరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తల్లికి వందనం పథకం ఏవిధంగా పిల్లల చదువు కు ఆర్థికంగా ఉపయోగ పడుతుందని విద్యార్థుల తల్లితండ్రులను అడిగి తెలుసుకున్నారు. తల్లికి వందనం ద్వారా ఎలాంటి ఇబ్బందులు పడకుండా తమ పిల్లలు అందరిని చదువు కునేందుకు అవకాశం కల్పించిన ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, విద్యాశాఖ మంత్రి లోకేష్ కి విద్యార్థుల తల్లితండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఏర్పాటు చేసిన ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థుల తల్లితండ్రులకు బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# సొంత నిధులతో వ్యాపారాభివృద్ధికి తోడ్పాటును అందించిన నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త సామాజిక సేవకులు గోళ్ళ రాజేష్

నంద్యాల వాసుల వ్యాపార అభివృద్ధికి వడ్డీ లేని ఆర్థిక సహకారం అందించిన గోళ్ళ రాజేష్ కు జీవితాంతం ఋణపడి ఉంటామన్న వ్యాపారులు

మొదటి విడతలో ఎన్నికైన ఐదు మందికి వడ్డీలేని రుణాలు 2.50,000లక్షల రూపాయల చెక్కులను గోళ్ళ రాజేష్ అందించారు

వడ్డీ భారంతో దీనావస్థతో బిక్కు బిక్కు మంటూ వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యాపారులకు ఊరట






**నంద్యాల,జులై24.అక్షరటైమ్స్:-** ప్రస్తుతం వ్యాపారాలు నిర్వహించుకుంటున్న వ్యాపారస్తులు కొంతమంది వ్యాపార నిర్వహణకు వడ్డీకి రుణాలు తీసుకొని ఒక వైపు వ్యాపారాలు మందగించి మరోవైపు వడ్డీలు చెల్లిస్తు కుటుంబ పోషన భారమై కొంతమంది వ్యాపారస్తులు ఆర్థికంగా, మానసికంగా ఇబ్బందులకు గురౌతున్న నేపథ్యంలో వారిని గుర్తించిన గోళ్ళ రాజేష్ వారిని, వారి కుటుంబాలకు ఆర్థికంగా చేయూతను ఇవ్వాలనే సదుద్దేశంతో తన సొంత నిధులతో నంద్యాల వ్యాపారస్తులకు ఆర్థిక భరోసానిస్తు వారిలో ఆత్మస్థైర్యం నింపేలా ఇలాంటి కార్యక్రమాలను ఏర్పాటు చేయస్తున్న గోళ్ళ రాజేష్ ను అభినందిస్తున్నారు ప్రజలు. ఈ సందర్భంగా గోళ్ళ రాజేష్ కార్యక్రమాల సమన్వయకర్త రిపోర్టర్ నూర్ బాషా మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో గోళ్ళ రాజేష్ సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు, ఆర్థిక సహకారాలు, అందిస్తున్న విషయం నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ విదితమేనని వడ్డీలేని ఆర్థిక సహకారం అందించడం ఇలాంటి కార్యక్రమాల వల్ల వ్యాపారం నిర్వహించే పేద, మధ్యతరగతి ప్రజలకి వడ్డీ లేని ఋణాలు అందించడం వల్ల వ్యాపారాలు నిర్వహిస్తున్న వారి మనసుకు ఊరటనిచ్చేదే కాకుండా వారి కుటుంబాలలో సుఖసంతోషాలను,ఆత్మస్థైర్యాన్ని నింపుతుందని వడ్డీ లేకుండా గోళ్ళ రాజేష్ తన సొంత నిధులతో 2.50,000 రెండు లక్షల 50 వేల రూపాయల ఐదు మందికి అందించారు.ఆర్థిక సహాయాన్ని అందించే కార్యక్రమం వ్యాపారస్తుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా సహకరిస్తుందని ఆదిశగా గోళ్ళ రాజేష్ ముందుకు వెళుతున్నారని రాబోవు కాలంలో నంద్యాల నియోజకవర్గంలోని ప్రజలకు గోళ్ళ రాజేష్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు,సహాయ సహకారాలు అందించాలని భగవంతుడు వారికి అష్టైశ్వర్యాలను ప్రసాదించాలని నంద్యాల నియోజకవర్గ ప్రజలందరి ఆశీర్వచనాలు గోళ్ళ రాజేష్ పై ఎల్లప్పుడు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మాట్లాడుతూ ఇటీవల కాలంలో వ్యాపారాలు మందగించడం వల్ల ఇబ్బంది కరమైందని ఒకవైపు వడ్డీలు చెల్లించుకుంటూ మరోవైపు కుటుంబాన్ని భారంగా పోషించుకుంటున్నామని ఎప్పుడూ ఏ నాయకుడు కూడా తమ గోడును పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు కానీ గోళ్ళ రాజేష్ తమకు ఎలాంటి పరిచయం లేకుండా ఎలాంటి హామీలు ఎలాంటి షూరిటీలు లేకుండా తమ మీద నమ్మకం తోటి తమ వ్యాపార అభివృద్ధికి 50,000వేల రూపాయల వడ్డి లేని ఆర్థిక సహకారం అందించిన గోళ్ళ రాజేష్ కే చెల్లిందని వారికి జీవితాంతం ఋణపడి ఉంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులందరు హనుమంతు కరి శంకర్ రావు, రజియాబి, సనావుల్లా,షేక్ ఇబ్రహీం తదితరులు ఆనందం వ్యక్తం చేశారు.

# విద్యార్థులపై లాఠీచార్జి అమానుషం

నీట్ పేపర్ లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

ఆంధ్రప్రదేశ్ విద్యాసంస్థల బందుకు ఎంపిజె, జెహెచ్ఐ, ఐవైఎం, ఎస్ఐఒ సంపూర్ణ మద్దతు




**ప్రొద్దుటూరు,జూలై24.అక్షరటైమ్స్:-** ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నీట్ పేపర్ లీక్, విద్యా వ్యవస్థలో జరిగిన అవకతవకలు మరియు విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జి చేయడాన్ని ఎంపిజె, జెఐహెచ్, ఐవైఎం, ఎస్ఐఓ సంస్థలు తీవ్రంగా ఖండించాయి. ఈ సంఘటనను నిరసిస్తూ శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన విద్యాసంస్థల బందుకు పలు సంస్థలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు శివాలయం సెంటర్‌లో నిరసన కార్యక్రమం లో నాయకులు మాట్లాడుతూ, దేశంలో పోటీ పరీక్షలపై విద్యార్థులు, తల్లిదండ్రులు నమ్మకం కోల్పోయే పరిస్థితులు ఏర్పడటం అత్యంత ఆందోళనకరమన్నారు. నీట్ పేపర్ లీక్ వంటి ఘటనలు లక్షలాది మంది విద్యార్థుల కష్టాన్ని, భవిష్యత్తును ప్రశ్నార్థకం చేశాయని పేర్కొన్నారు. నీట్ పేపర్ లీక్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. అలాగే ఈ వ్యవహారంపై పారదర్శకమైన, నిష్పాక్షిక దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, దేశంలోని అన్ని పోటీ పరీక్షలను పూర్తి పారదర్శకతతో నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరుతున్నాము విద్యార్థుల నిరసనల్లో ఈ డిమాండ్ దేశవ్యాప్తంగా వినిపిస్తోంది. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు. విద్యార్థుల గొంతును లాఠీలతో అణచివేయడం కాకుండా, వారి ఆందోళనలను ప్రభుత్వం ఆలకించి న్యాయం చేయాలి. విద్యార్థులపై నమోదైన కేసులను ఉపసంహరించుకోవాలని, లాఠీచార్జి ఘటనపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కూడా మేము డిమాండ్ చేశారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందని, వారి హక్కులు, గౌరవం, భవిష్యత్తును కాపాడటం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, పట్టణ అధ్యక్షుడు హుషన్ బాష, కార్యదర్శి మమ్మద్ రఫీ, జమాత్ ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎస్ మోహిద్దిన్,పట్టణ అధ్యక్షులు షఫీవుల్లా, కార్యదర్శి రహమతుల్లా, ఐవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేపారి షఫీ, పట్టణ అధ్యక్షులు జబివుల్లా, ఎస్ఐఓ రాష్ట్ర కార్యదర్శి ఆదిల్ ఉమ్రి,పట్టణ అధ్యక్షుడు రోషన్ జమీర్, కార్యదర్శి ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్టాంప్ రైటర్లను తొలగించే జి.ఓ. నెం. 396ను తక్షణమే ఉపసంహరించుకోవాలి: ఇర్ఫాన్ బాషా



**ప్రొద్దుటూరు,జూలై24.అక్షరటైమ్స్:-** ప్రొద్దుటూరులో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట స్టాంప్ రైటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పెన్‌డౌన్ నిరసన కార్యక్రమంలో ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఇర్ఫాన్ బాషా పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా స్టాంప్ రైటర్ల సమస్యలను తెలుసుకుని, వారికి కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ బాషా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ. నెం. 396 ద్వారా ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తున్న స్వతంత్ర స్టాంప్ రైటర్లను తొలగించి, వారి స్థానంలో సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఫ్రంట్ ఆఫీస్ వ్యవస్థను ఏర్పాటు చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. స్టాంప్ రైటర్లు కేవలం పత్రాలు రాసే వ్యక్తులు మాత్రమే కాదని, దశాబ్దాల అనుభవంతో ప్రతి డాక్యుమెంట్‌ను చట్టబద్ధంగా, భవిష్యత్‌లో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా రూపొందించే నిపుణులని పేర్కొన్నారు. ఒక సాధారణ వ్యక్తి జీవితాంతం కష్టపడి సంపాదించిన డబ్బుతో ఇల్లు లేదా స్థలం కొనుగోలు చేస్తాడని, కోట్ల రూపాయల విలువైన ఆస్తి అయినా సరే దానికి సంబంధించిన డాక్యుమెంట్ సరిగ్గా తయారుకాకపోతే భవిష్యత్‌లో తీవ్రమైన న్యాయపరమైన సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈరోజు తయారయ్యే రిజిస్ట్రేషన్ పత్రాలు రాబోయే తరాలకు, వందల సంవత్సరాల పాటు ఆధారాలుగా నిలుస్తాయని, అలాంటి బాధ్యతను అనుభవం లేని వ్యక్తులకు అప్పగించడం ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని విమర్శించారు. అలాగే నిన్న స్టాంప్ రైటర్స్ సంఘం నాయకులను చర్చలకు పిలిచి, వారిపై ఒత్తిడి తెచ్చి ఒప్పంద పత్రాలపై సంతకాలు చేయించాలని బెదిరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి, నైతిక విలువలకు విరుద్ధమని ఇర్ఫాన్ బాషా తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం ఈ నిర్ణయంతో భవిష్యత్‌లో సాధారణ ప్రజలపై అధిక భారం పడే అవకాశముందని, డాక్యుమెంట్లలో తప్పులు జరిగితే ప్రజలు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని, అదనపు ఖర్చులు భరించాల్సి వస్తుందని అన్నారు. అంతేకాకుండా అధికారుల ఆధీనంలో జరిగే వ్యవస్థలో రాజకీయ వివక్షకు కూడా అవకాశం ఉంటుందని, ప్రజలకు సమానమైన సేవలు అందకపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే జి.ఓ. నెం. 396ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ, స్టాంప్ రైటర్ల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అవసరమైతే స్టాంప్ రైటర్ల ఉద్యమంలో వంటా-వార్పు వంటి ఆందోళన కార్యక్రమాల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్షంగా పాల్గొంటుందని, వారి న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు పోరాటానికి పూర్తి మద్దతు అందిస్తామని ఇర్ఫాన్ బాషా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, మైనారిటీ నాయకులు మౌలాలి, షేక్ గౌస్, స్టాంప్ రైటర్స్ అసోసియేషన్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో స్టాంప్ రైటర్లు పాల్గొన్నారు.

# ఉద్యమ వేదిక.. చైతన్య దీపిక

1893 నుంచి 1945 మధ్య అర్ధ శతాబ్దానికి పైగా సికింద్రాబాద్‌లోని మహబూబ్ కాలేజ్ తెలంగాణ ప్రజల చైతన్య వేదికగా నిలిచింది. 1862లో ఏర్పాటైన ఈ హైస్కూల్/ కాలేజ్ ప్రాంగణంలోనే జాతీయ స్థాయి సంస్కరణవాదులు, ఉద్యమకారులు, ఉద్యమ సంస్థల నాయకులు తమ కార్యకలాపాలను ప్రారంభించి, కొనసాగించారు. 1893 ఫిబ్రవరి 13న మహబూబ్ కాలేజీలో స్వామి వివేకానంద జరిపిన మహాసభ, చేసిన ప్రసంగం (మై మిషన్ టు ది వెస్ట్) ఇటు తెలంగాణలోనూ, అటు ఆయన జీవితంలోనూ చేసిన మొదటి చైతన్యపూరిత ప్రసంగం. అంతకుముందు చెన్నపట్నం (చెన్నై) నుంచి రైలులో వస్తూ దారి పొడువునా తెలుగు ప్రజలకు ఆయన దర్శనమిస్తూ వచ్చారు. 1893 ఫిబ్రవరి 9న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జంట నగరవాసులకు కనువిందు చేశారు. రైల్వేస్టేషన్లలో ఆయనకు సుమారు 500 మంది స్వాగతం పలకడం అప్పట్లో అపూర్వ సంఘటన. అలనాటి పురప్రసిద్ధులు రాజా శ్రీనివాసరావు బహదూర్, మహారాజు రంగనాథ బహదూర్, పండిత రతన్‌లాల్, నవాబ్ ఇమామ్‌సింగ్ బహదూర్ మొదలగువారు రైల్వే ప్లాట్‌ఫారం మీద స్వామికి ప్రణమిల్లారు. వివేకానందుడు బసచేసిన అతిథిగృహానికి జనప్రవాహం వెల్లువెత్తింది. ఫిబ్రవరి 17 వరకు సికింద్రాబాద్‌లో స్వామి ఉన్నారు. గోలకొండకు విచ్చేసి వివిధ ప్రాంతాలను ఆయన తిలకించారు. అప్పటి నిజాం మహబూబ్ అలీఖాన్ ప్రాసాదంలో రెండు గంటలు ప్రసంగించారు. హిందుత్వం భారత జాతీయ మౌలికత్వమని, సనాతన సత్యమని వివరించారు. ఆ తర్వాతనే అమెరికా (చికాగో)లో సర్వమత సమ్మేళనంలో వివేకానంద పాల్గొనడం, ఆయన ఉపన్యాసం విని పూర్తిగా వివశులైన అన్ని దేశాల నాయకులు తబ్బిబ్బులైపోయి దీర్ఘ కరతాళ ధ్వనులతో స్వామిజీకి జేజేలు పలికారట. భారత కోకిల, హైదరాబాద్ ముద్దుల కోడలు సరోజినీ నాయుడు విచ్చేసిన సందర్భంలో మహబూబ్ కాలేజీలో ఆమె ఉపన్యాస సభ జరిగింది. 1938లో అంతర్యుద్ధంలో గాయపడినవారికి సేవలందించడానికి బొంబాయి నుంచి చైనాకు వెళ్లిన డాక్టర్ కోట్నీస్ దురదృష్టవశాత్తు వాతావరణ ప్రతికూలతల కారణంగా ప్రాణాలు విడిచారు. 1942లో మహబూబ్ కాలేజీలోనే ఆయన సంస్మరణ సభ జరిగింది. చైనా ఉద్యమ నాయకుడు చాంగ్ కై షేక్ ప్రతినిధిగా మరో ముఖ్య నాయకుడొకరు ఇక్కడికి వచ్చి నివాళులర్పించారు. అంతేకాదు, భారత వైద్య బృందం అందించిన సేవలను కొనియాడారు. 1942 ఆగస్టులో 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని మహాత్మాగాంధీ ప్రారంభించారు. మహాత్ముడి పిలుపుతో ఆగస్టు 9న జంట నగరాల్లో సత్యాగ్రహాలు మొదలయ్యాయి. మొట్టమొదటి బృందంలో వట్టికోట ఆళ్వారుస్వామి, గోపిశెట్టి




రాజేశ్వరరావు, నాగం బాబురావు, జంగయ్య, శ్రీకృష్ణ దూబే, కంకర్ల పెంటయ్య, బొలుసాని శ్రీధర్, సినిమా రాజయ్య, ముత్యాల వేంకటేశం సహా 142 మంది యువకులు ఇందులో పాల్గొని చిరునవ్వుతో జైలుకు వెళ్లారు. ఈ ఉద్యమంలో మహబూబ్ కాలేజీ విద్యార్థులు విజృంభించిన తీరును అందరూ ప్రశంసించారు. ప్రిన్సిపాల్ హనుమంతరావు పోలీసులను కాలేజీ ఆవరణలోకి అనుమతించలేదు. దాంతో విద్యార్థులు బయటికి రాగానే పోలీసులు కసితో చితకబాదారు. అవి రెండవ ప్రపంచయుద్ధం జరుగుతున్న రోజులు కావడంతో యుద్ధ విమానాల దాడి నుంచి రక్షణ కోసం రోడ్లపై గోతులను తవ్వారు. వాటిలో పడేసి విద్యార్థులను పోలీసులు హింసించారు. అయినా వెరవని విద్యార్థులు పోలీసులను గుంతల్లోకి నెట్టి వారిని పరాభవించారు. కొన్ని వారాలపాటు ఈ ఉద్యమం మహోధృతంగా నడిచింది. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థుల నుంచి నాలుగు అణాల చొప్పున అపరాధ రుసుము వసూలు చేశారు. రుసుము చెల్లించని విద్యార్థులు బహిష్కరణకు గురయ్యారు. వారి తల్లిదండ్రులకు హెచ్చరికలు పంపించారు. ఈ విధంగా చాలామంది చదువుల్లో వెనకబడిపోయారు. ఎస్.ఆర్.వేంకటేశం, బాబురావు, ఎం.రామయ్య, వి.విశ్వనాథశాస్త్రి, జి.రాజేశ్వరరావు, పి.భాస్కరమూర్తి, సోమ వేంకటేశం, ఎస్.బాలరాం మున్నగువారు ఉద్యమం నడిపినవారిలో ప్రముఖులు. ఈ ఉద్యమాల పర్యవసానంగా 1943లో సికింద్రాబాద్ విద్యార్థి సం ఘం ఏర్పడింది. 1943లో మహబూబ్ కాలేజీలో కోలాహలంగా జరిగిన ఆంధ్ర సారస్వత మహాసభలలో 'నాజర్' చెప్పిన బుర్రకథలు జనాలను ఉర్రూతలూగించాయి. కామ్రేడ్ వట్టికొండ నాగేశ్వరరావు బృందం కూడా కందుకూరి వీరేశలింగం జీవిత చరిత్రను బుర్రకథగా చెప్పింది.